# ఈ మనదేశంలో—

యం. హీరాలాల్ రాయ్

ఇంటి గొడవలతో చికాకెత్తింది. నగరంలోని నాగరికాలతో విసుగెత్తాను. కాస్త విశ్రాంతి తీసుకుందామనే ఉద్దేశ్యంతో షికారుకు బయలుదేరాను. పోతూపోతూ ఒక పర్వతంయొక్క శిఖరంమీదికి చేరుకున్నాను. అక్కడనుంచికూడా నగరం కనుపిస్తూనే వుంది. ఆ ఎత్తయిన బిల్డింగులు, ఇంకా చాలాచాలా ఫ్యాక్టరీ గొట్టాలలోనుండి బయటికి వస్తూన్న పొగ, యర్రగా కనుపిస్తూనే వున్నది. మానవుని జీవితం నానాటికి ఇంతటి స్వార్థపూరితం ఎందుకు అవుతూవుంది? నాలో ఆలోచనలు పరుగెత్తుతూన్నాయి. యదార్థాన్ని మానవుడు తెలుసుకోలేక పోతూన్నాడు. ఎదటివారి గౌరవమర్యాదల్ని గంగపాలుచేయడం, మానవులయొక్క సర్వనాశనంకోసం యుద్ధాలు చేయడం, ఇలాంటి దురంతాలన్నీ. ఈకాలంలో "డిప్లొమసీ" అను చక్కని పేరుతో నిరాఘాటంగా చలామణి అవుతూన్నవి. నేడు మానవుడు పొట్టకోసం అమ్ముడు పోతున్నాడు. భారతదేశంలో పాతివ్రత్యానికి పేరు మోసిన స్త్రీజాతికూడా పొట్టకోసం శీలాన్ని అమ్ముకుంటూంది. మానవునిలో వచ్చిన ఈ నైతిక పతనానికి కారణం ఏమిటి?

నాకు గతించిన కొన్ని రోజులు జ్ఞాపకం వచ్చాయి నేను బొంబైలో శరణార్థి శిబిరంలో వుంటూ వుండేవాణ్ణి, నేనుకూడా శరణార్థినే. నాచుట్టూ దుఃఖితుల ప్రపంచమే కనిపించేది. ఏడుపులు మొత్తుకోవడాలు ఎటుచూచినా కనిపించేవి. భార్య కనుపించని భర్త, భర్తను పొందలేక వలవల ఏడుస్తున్న భార్య, యవ్వనవంతుడైన కుమారుణ్ణి గోల్పోయిన ముసలి తల్లిదండ్రులు, ఎటు చూచినా మానవత్వం దహించుకపోతూంది.

మా శరణార్థి శిబిరంచుట్టూ కొంతమంది యువకులుకూడా తిరుగుతుండేవారు. మా శిబిరంలో కొందరు యువతులు వుండడమే వారి పచార్లకు కారణం. ప్రాణాలు దక్కించుకొని బయటపడ్డ మా శిబిరంలోని యువతుల్లో, ఇప్పుడిప్పుడే యౌవనం తొంగిచూస్తూన్నది. వదనంలో ఒక నూతనం, నేత్రాల్లో తెలియని అమాయకత్వం, వారి యవ్వనానికి ఇంకా శోభనిస్తూ వున్నాయ్. కాని వాళ్ళ యౌవనం అప్పుడప్పుడు వాళ్ళపాలిటి మృత్యుదేవతగా పరిణమిస్తుందన్న సంగతి వారికింకా తెలియదు. తల్లిదండ్రులు తాత ముత్తాతలు, సంపాదించిన ఇనుపపెట్టెల ఆధారంగా జీవిస్తూ, నగరాలలో ఆంబోతులవలె తిరుగుతూన్న ఆ యువకులకు శరణార్థుల కష్టాలు ఎలా తెలుస్తాయి! అందమైన ఆడవాళ్ళలోని యౌవనాన్ని ఎలా స్వాధీనం చేసుకోవాలా అన్నదే వారికి ముఖ్యం.

లీలావతి చాలా కష్టాలపాలై మా శిబిరానికి చేరుకుంది. ఒకనాడు లీల తన అక్కకు జరిగిన అవమానాన్నిగురించి చెప్పింది. "అన్నా!... నేను గతించిన దృశ్యాలను మరచిపోలేకుండా వున్నాను కొందరు దుండగులు మా ఇంట్లోకి జొరబడి, మా అమ్మను కట్టేశారు. అక్కడ ఒక గదిలోకి తీసికెళ్ళి, ఒంటిమీద బట్టను తీసేసి, కొరడాలతో విపరీతంగా కొట్టారు. నేను భరించలేక పోయాను ఆ దృశ్యాన్ని" అంటూ లీల కన్నీళ్ళుపెట్టుకొని, ఏదో పిచ్చిలోపడిపోతుంది. ఇలాంటి లీల మా శిబిరంచుట్టూ తిరుగుతూవున్న దుండగులైన యువకుల దృష్టిలో ప్రేమించి కామించదగ్గ దేవకన్యగా కనిపించింది. నాలో నేను ఉడికిపోతూ వున్నాను. ఈ యువకుల హృదయాలు రాళ్ళకన్న కఠోరంగా వున్నాయి. ఈ నగరంలో కేవలం జీవచ్ఛవాలే కనిపిస్తున్నాయి. నాకు ఈ దృశ్యమంతా పెద్ద సమస్యగా మారిపోతూంది.

యువకులు ఎన్నిసార్లు అటుతిరిగినా, లీల కన్నెత్తయినా వారివైపుకు చూడలేదు. ఒక యువకుడు ఆమెను అదో తరహాగా మందలించాడు! తనను గోల చేయడానికి వీల్లు వ్రాసు

కుంటూన్నారని తెలుసుకుంది లీల. లీల పక్కనే లీల అన్నయ్య వున్నాడు. అన్న చాలా బల హీనంగా వున్నాడు. అయినా హృదయం మాత్రం బలంగానే వుంది. ఆ పోకిరి యువకుని చర్య అన్నయ్యలో కోపాన్ని రేకెత్తించింది. లేచి, రెండు వేశాడు బలంకొద్దీ యువకుణ్ణి. నాగరికదుస్తుల్లో వున్న యువకుడు క్రింద పడ్డాడు. ఇదే అవకాశంగా తీసుకుని, నాగరిక దుస్తుల్లో వున్న యువకులంతా శిబిరంమీదికి వాలారు, శిబిరంమీద రాళ్లు రువ్వుతున్నారు. తీరుతీరు విధాలుగా దూషిస్తూన్నారు. "శర ణార్థులు పట్టి పుండాకోర్లు, కేవలం నరరూప రాక్షసులు. దారిన పోయేవాళ్ళనుకూడా కన్ని తప్పంతా వాళ్ళమీద వేస్తారు. కాటా ఆగం చేస్తారు."

దారిన పోయేవాళ్ళంతా తలా ఒకమాట అంటున్నారు. ఎవరికి తోచింది వారే అనే స్తున్నారు. లేనిపోని నిందలు ఈ శరణార్థులకు అంటగడుతూన్నారు. నా హృదయం పగిలి పోతూవుంది. దుండగులు సాగిస్తున్న అల్లరి అలానే పదిహేను నిముషాలదాక కొనసాగింది ఇంతలో పోలీసు లారీలు వచ్చాయి. లాఠీ చార్జీ మొదలయింది. పాపం! శరణార్థులు తమ వీపులు బద్దలవుతాయనే భయంతో పరుగెత్తారు వాళ్లు పరుగెత్తడం పోలీసులకు ఇంకా అను మానకారణమైంది. లాఠీ చార్జీకి బదులు కాల్పులుకూడా మొదలయినాయి. ఎక్కడి క్కక్కడ చల్లారిపోయింది

తెల్లవారి పత్రికల్లో వార్తలు కనిపించాయి పోలీసువాళ్ళ పుణ్యమా అంటూ భయంకర వాతావరణం అదుపులోకి వచ్చిందంటూ, పత్రిక లన్నీ ముక్తకంఠంతో పెద్దగా మొత్తుకున్నవి.

ఎంతటి విషప్రచారం? ఇది మన నవీన భారతం. ఈ మనదేశం ప్రపంచం అంతటిలోకీ నైతికాభివృద్ధి గాంచిన ప్రదేశం. ఆసియాజాతి కంతటికీ నాయకుడు ఈ దేశంలోనే వుంటాడు. ప్రపంచానికి శాంతి సందేశం ఇక్కడినుంచే అందివ్వబడుతుందని అనుకోబడుతుంది. మౌంట్ ఎవరెస్టు, కాశ్మీర్, తాజ్ మహల్ లాంటి దివ్య మైన ప్రదేశాలు ఈ దేశానివే. రాముడు, బుద్ధ భగవానుడు ఈ దేశానికి చెందినవారే కదా! ఇలాంటి మహోన్నతమైన దేశంలో, నేడు మేము శరణార్థులం! చిన్నప్పుడు నేను చదువుకునే రోజుల్లో చూచిన భారతదేశపు చిత్రం ఇప్పటికీ జ్ఞాపకం వుంది. ఆ చిత్రాన్ని చూస్తూ నాదేశం అని గర్వించేవాణ్ణి. ఇవాళ ఆ చిత్రాన్ని ఆర్తులతోనూ, దుఃఖితులతోనూ, శవాలతోను నింపివేశారు. ఆదేశ పటంయొక్క అంతర్భాగంలో, సావిత్రి ఝాన్సీలుకూడా బిచ్చమెత్తుకుంటూన్నారు.

ఈ ఆలోచనలన్నీ నన్ను కల్లోలితమైన అగాధంలోకి గుంజుకపోయాయి. అంతెత్తు పర్వతశిఖరంమీదకూడా నాకు మనశ్శాంతి లేక పోయింది. ఈ గొడవలన్నిటికీ చాలా దూరంగా వుందామనుకొన్నాను. సూర్యుడు అస్తమిస్తూ వున్నాడు. రాత్రి దెయ్యాలమాదిరి నీడలు నిగిడివస్తూన్నాయి. ఎవరో ఒక స్త్రీ చినిగి పోయిన బట్టల్తోనూ, చితికిపోయిన శరీరం తోనూ మెల్లగా కదుల్తూ వస్తూ వున్నది. ప్రాణాలులేని శిశువు శరీరం ఆమె చేతుల్లో వుంది. బహుశః పర్వతపు దింపుల్లో తన శిశు వును దాచి పెట్టడానికే వస్తూవున్నది. ఐతే మరి ఆ కుక్క ఆమెను ఎందుకు వెంబడిస్తూ వున్నది? ఈ కుక్క ఎందుకు వస్తూవున్నట్లు? పైగా కుక్కను పిలుస్తూవుందే ఆమె. నెత్తిమీద గద్దలు ఆకాశంలో ఎందుకు ప్రదక్షిణ చేస్తూ వున్నాయి? అవును ఆ శిశువును భూగర్భ శయనం చేయుటానికూడా ఆస్త్రీ సిద్ధంగా లేదు, కాకులు, గద్దలు, కుక్కలు, మన దేశంలో చల్లగా వున్నంతకాలం.

నేటి జీవితం అనంతమైన సాగరతీరాన్ని భగ్నమైన నౌకవంటిది. అక్కడ స్నేహం, ప్రేమ, గౌరవం, మానవత్వం,—అన్నీ ఛిన్నాభిన్నమై చిందరవందరగా తీరం అంతటా జాలిగా గోచరిస్తాయి.